క్లుప్తంగా

మందిర నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న దృశ్యం

గార: సతివాడ పంచాయతీ యాళ్లపేట గ్రామంలో సత్యసాయి మందిర నిర్మాణానికి సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు లింగరాజు సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యసాయి చూపిన మార్గంలో నడవాలని, అందరికీ సేవ పంచాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాళ్ల నారాయణమూర్తి, మూర్తి మాస్టార్, పడాల ప్రసాద్, జోనల్ కన్వీనర్ నాగేశ్వరావు, యూత్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, శ్రీరాములు, రామారావు, పాపారావు, రాలే, బోర సింహాచలం, సత్యసాయి భజన మండలి భక్తులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సపై అవగాహన



ధ్రువపత్రాలు అందజేస్తున్న జగన్మోహనరావు

శ్రీకాకుళం కల్చరల్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమం శాంతా కల్యాణ్ అనురాగ నిలయంలో సోమవారం జరిగింది. ఇందులో పాల్గొన్న రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రాథమిక చికిత్సపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దీని ద్వారా తమను తాము కాపాడుకోవడమే కాకుండా ఇతరులను కూడా కాపాడవచ్చన్నారు. పెంకి చైతన్య రక్తదానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు జి.ఆర్.శ్రీకాంత్, బి.శ్రీధర్, బి.సతీష్, కె.సత్యన్నారాయణలు ప్రాథమిక చికిత్స అంటే ఏమిటి, కృత్రిమ శ్వాస, కాలిన గాయాలు, ఎముకలు విరుగుట, రక్తస్రావం, డ్రెస్సింగ్, కట్లు, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించే పద్ధతులు, గుండెపోటు గురించి వివరించారు. అనంతరం శిక్షకులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. పదిమంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

రెవెన్యూ ఉద్యోగుల నిరసన



నిరసనలో రెవెన్యూ ఉద్యోగులు

జి.సిగడాం: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ ఉద్యోగులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు పెట్టుకొని సోమవారం నిరసన తెలియజేశారు. ఉద్యోగులకు పాతపింఛన్ విధానం అమలు చేయాలని కోరారు. డీటీ నిర్మల, ఆర్ఐ రామచంద్రరావు, వీఆర్వోలున్నారు.

మంత్రి ధర్మాన పరామర్శ



గేదెల శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి ధర్మాన

గార: సిలగాం కాలనీకి చెందిన గేదెల శ్రీను, కళింగపట్నానికి చెందిన పట్నాన సంతోష్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులను మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి వెంట రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, టి.అప్పలరాజు, మార్పు పృథ్వీరాజ్ ఉన్నారు.

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఆధార్ సేవలు అందిస్తున్న సిబ్బంది

లావేరు: ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు అన్నారు. తాళ్లవలస సచివాలయంలో సోమవారం ఆధార్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. లావేరు-1 సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ రేవంత్ వచ్చిన వారికి ఆధార్ అప్‌డేషన్ చేయడంతో పాటు పలు సేవలు అందించారు. ఈసందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ.. గ్రామాల్లోనే ప్రజలకు ఆధార్ సేవలు అందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సచివాలయాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్వో గోవిందరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని వివరిస్తూ..

సమస్యలు తెలుసుకుంటూ..



గ్రామస్తులకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- నిద్దాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించిన ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: సంక్షేమాన్ని వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ నిద్దాం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. 250 గృహాలకు వెళ్లి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేకూరిన లబ్ధిని తెలియజేశారు. అర్హులందరికీ సంక్షేమాన్ని చేరువ చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. ప్రతి పథకం పేదలకు అందాలని, ఎవ్వరైనా అర్హులు ఉండి ఏ కారణం చేతనైనా పథకాలు అందకపోతే సంబంధిత వలంటీర్, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పార్టీలకు అతీతంగా..అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. కాగా ప్రధాన రహదారి అధ్వానంగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నామని మరమ్మతులు జరిగేలా చూడాలని, ఇంటింటికీ కుళాయిలు, మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, వైస్ ఎంపీపీ మీసాల సాధ్వీమణి, పార్టీ మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, మండల వ్యవసాయసలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, జేసీఏ కన్వీనర్ డోల వెంకటరమణ, ఎంపీడీవో ఎస్.శ్రీనివాసరావు, ఏడీఏ వడ్డాది శ్రీనివాసరావు, ఏవో యర్రా శారద, ఏఈఈలు కె.తిరుపతిరావు, భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు బూరాడ వెంకటరమణ, డాక్టర్ మీసాల రాంబాబు, శ్రీనివాసరావు, నల్లి తవిటినాయుడు, సర్పంచ్‌లు కంది రమాదేవి, సాకేటి నాగరాజు, బత్తుల వెంకటకృష్ణారావు, చిత్తిరి మోహన్, తొత్తడి రామారావు, బొల్లా జనార్దనరావు, దారపోయిన వెంకట అప్పారావు, బాలి అప్పలసూరి, బోనేల పట్టాభి, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నా కుటుంబానికి పెద్దదిక్కు జగనన్నే..



నాకు ముగ్గురు కుమార్తెలు.. ఒక కుమారుడు. కుమారుడు వలసకూలీ. పిల్లలకు పెళ్లిళ్లయ్యాయి. కరోనా కష్టకాలంలో కూడా నా కుటుంబాన్ని ముఖ్యమంత్రి ఆదుకున్నారు. ఓ వైపు బియ్యం అందజేశారు. మరోవైపు సంక్షేమ పథకాలతో జగనన్న ప్రభుత్వం నాకు తోడుగా నిలిచింది. జన్మజన్మలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే నా పెద్ద కొడుకు. ఇదీ సోమవారం జి.సిగడాం మండలం నిద్దాం గ్రామంలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో కెంబూరి అన్నపూర్ణ అనే మహిళ స్పందన. ఈమెకు రూ.1.25 లక్షలు లబ్ధి చేకూరినట్లు పత్రాన్ని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అందించారు.

నేడు మధుపాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

జి.సిగడాం: నిద్దాం గ్రామ సచివాలయం పరిధి మధుపాం గ్రామంలో సోమవారం ఉదయం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ నిర్వహిస్తారు. ఈ విషయాన్ని ఎంపీపీ మీసాల సత్యవతి సోమవారం తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొనాలని కోరారు. అన్నిశాఖ అధికారులు పూర్తి వివరాలతో హాజరు కావాలన్నారు.

చలో ఢిల్లీ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిర్వహిస్తూ వచ్చే నెల ఐదో తేదీన నిర్వహించతలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు కోరారు. ఈ మేరకు మండలం కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు డి.బంగార్రాజు, ఏపీఎస్‌బీఎస్‌ఎల్ హమాలీస్ యూనియన్ నాయకులు ఎస్.రమణ, నీలయ్య, సంజీవరావు, అప్పారావు, రాజు పాల్గొన్నారు.

నీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేశారని ఫిర్యాదు



తహసీల్దార్ దిలీప్ చక్రవర్తికి ఫిర్యాదు చేస్తున్న కాలనీ వాసులు

లావేరు: వర్షం, వాడుకనీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడంతో ఇబ్బందులు పడుతున్నామని..సమస్యను పరిష్కరించాలని గుర్రాలపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి, మండల పరిషత్ సూపరింటెండెంట్ సునీతలకు లిఖిత పూర్వకంగా సోమవారం ఫిర్యాదు చేశారు. కాలనీ ఏర్పాటైనప్పటి నుంచి వాడుక, వర్షం నీరు సమీపంలోని ఖాళీ స్థలంలోని వెళ్లిపోయేదని.. అయితే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నీరు వస్తున్న ప్రాంతం జిరాయితీ భూములని..ఇటువైపు వస్తే కుదరదంటూ అడ్డంగా పెద్ద గట్లు వేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. అడ్డుకట్ట వేయడంతో నీరు జనావాసాల మధ్య నిలిచిపోవడంతో దోమలు బెడద, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

శాలిహుండాన్ని సందర్శించిన విద్యార్థులు



శాలిహుండాం కొండపై విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: చారిత్రక ప్రదేశాల సందర్శనతో విద్యార్థులు ఎన్నో కొత్తవిషయాలు తెలుసుకుంటారని శార్వాణి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు అంధవరపు సూరిబాబు అన్నారు. విద్యా ప్రణాళికలో భాగంగా ఆ సంస్థకు చెందిన విద్యార్థులు వంశధార నది ఒడ్డున ఉన్న శాలిహుండాం కొండను, కొండపై ఉన్న మ్యూజియాన్ని సోమవారం సందర్శించారు. ఇది ముఖ్యమైన బౌద్ధమత స్మారక చిహ్నమని హెచ్‌ఎం.కె.రేఖ విద్యార్థులకు తెలియజేశారు. అలాగే సమీపంలోని కాళీయమర్దన వేణుగోపాలస్వామివారిని కూడా దర్శించుకున్నారు. కార్యక్రమంలో శార్వాణీ యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డి.మానస, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ



పట్టాలు అందజేస్తున్న మంత్రి ధర్మాన

శ్రీకాకుళం రూరల్: రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా గూడేం గ్రామానికి చెందిన పలువురికి ఇళ్ల పట్టాలను సోమవారం పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు చిట్టి జనార్దన్‌రావు, అంబటి శ్రీనివాసరావు, రుప్ప దివ్య, మూకళ్ల తాతబాబు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గృహసారథులతో సమావేశంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఇందులో భాగంగా సంక్షేమ పథకాల రూపంలో రెండు లక్షల కోట్ల రూపాయలను ప్రజలకు చేరవేశారన్నారు. పైడిభీమవరం, సంచాం గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో పైడిభీమవరం సీపీ మీటింగ్ హాల్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూపాయి కూడా లంచం లేకుండా కోట్లాది రూపాయలను లబ్ధిదారులకు సంక్షేమ రూపంలో పారదర్శకంగా అందించారనే వాస్తవాన్ని ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఎల్లో మీడియా ద్వారా ప్రతిపక్ష పార్టీలు లేనిది ఉన్నట్లు, జరగనది జరిగినట్లు అభూత కల్పనలు చేసి చూపిస్తోందని.. దీన్ని ఖండిస్తూ గృహసారథులు, వలంటీర్లు తమ పరిధిలో ఉన్న 50 ఇళ్లకు నేరుగా వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి ఫలాలను వివరించాలన్నారు. సరిగ్గా 14 నెలలు కష్టపడితే జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం ద్వారా మరిన్ని మంచి పనులు చేస్తారనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గతంలో తెలంగాణాలో ఓటుకు నోటు ఇచ్చిన మాదిరిగానే ప్రస్తుతం ఆంధ్రాలో కూడా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన చంద్రబాబు వంటి నీచరాజకీయ నాయకుడి గురించి కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో గృహసారథుల పాత్ర కీలకమన్నారు. వారికి సీఎం జగన్ ప్రత్యేక గుర్తింపు ఇస్తారని చెప్పారు. కష్టపడిన ప్రతిఒక్కరికీ తగిన సమయంలో పార్టీ మంచి గుర్తింపు ఇస్తోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, ఆకల శ్రీనివాసరావు, మునకాల దుర్గారావు, రెడ్డి రాము, అల్లంపల్లి బాషా, పిప్పళ్ల వెంకటేష్, పతివాడ అప్పలనాయుడు, పతివాడ సూరప్పుడు, రెడ్డి అనంద్ ఉన్నారు.

అసిరితల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



పూజా కార్యక్రమంలో మంత్రి ధర్మాన తదితరులు

శ్రీకాకుళం రూరల్: శ్యామ్‌పాలెంలోని అసిరితల్లి ఆలయ పునఃనిర్మాణ పనులకు మంత్రి ధర్మాన ప్రసాదరావు చేతులు మీదుగా సోమవారం భూమిపూజ జరిగింది. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా రానున్న రోజుల్లో ఆలయం పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ ఆలయానికి టీటీడీ తరఫున రూ.10 లక్షలు మంజూరు కాగా ఆలయ కమిటీ సభ్యులు మరో పది లక్షల రూపాయలు విరాళాలుగా సేకరించినట్టు చైర్మన్ లొద్దు పాపారావు తెలిపారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం, అరసవల్లి ఈవో హరి సూర్యప్రకాశ్, పార్టీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, రుప్ప దివ్య, గొండు క్రిష్ణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

31వ తేదీలోగా ఈకేవైసీ పూర్తి చేయాలి

ఎచ్చెర్ల క్యాంపస్: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న 14వ విడత పీఎం కిసాన్ పథకం నగదు బ్యాంకు ఖాతాల్లో పడాలంటే ఈ నెల 31వ తేదీలోగా రైతులు ఈకేవైసీ పూర్తిచేయాలని ఎచ్చెర్ల వ్యవసాయశాఖ అధికారి వై.సురేష్ చెప్పారు. ఎచ్చెర్ల రైతు భరోసా కేంద్రంలో సోమవారం వివరాలు వెల్లడించారు. రైతులు పూర్తి వివరాలకు తమ సచివాలయ పరిధిలోని ఆర్‌బీకేలో సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని 11/33 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో ఫరీదుపేట, ఎస్.ఎం.పురం పంచాయతీల పరిధిలోని కొయ్యారాళ్లు, లింగాలపేట, బానోజీరావుపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుంది. ఈ విషయాన్ని డీఈ రమణ మూర్తి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్ర ఐదు గంటలు వరకు సరఫరా ఉందని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యత



మాట్లాడుతున్న రిసోర్స్‌పర్సన్ వరుంత

ఎచ్చెర్ల క్యాంపస్: మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని స్ఫూర్తి పోలీస్ కళాబృందం రిసోర్స్‌పర్సన్ పి.వరుంత అన్నారు. ఎచ్చెర్లలోని డాక్టర్ అంబేడ్కర్ బాలకల గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థినులకు 'మహిళల భద్రత–మాబాధ్యత' అనే కార్యక్రమాన్ని జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్ఫూర్తి పోలీస్ కళాబృందం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఇంకా మైనర్లపై వేధింపులు చోటు చేసుకుంటున్నాయన్నారు. అవగాహన, విషయం బయట పెట్టే ధైర్యం బాలికలకు కీలకమన్నారు. బాలికలను వేధించేవారికి పోక్సో చట్టం ప్రకారం కొన్ని వారాల్లో శిక్ష పడుతోందన్నారు. ప్రతి బాలికా గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. రక్త సంబంధం ఉన్న పురుషులు బ్యాడ్‌గా టచ్ చేస్తే వారిని సైతం నిలదీయాలన్నారు. బాలికలు ప్రేమ, ఆకర్షణల మధ్య తేడాను గమనించాలన్నారు. సోషల్ మీడియాను అవసరం మేరకు వినియోగించాలని సూచించారు. వాట్సప్, ఫేస్ బుక్, ట్విటర్, ఇన్‌స్టాగామ్ వంటి సోషల్ మీడియాలో ఫేక్ వెబ్‌సైట్లు, అకౌంట్ల నుంచి వస్తున్న మెసేజ్‌లు వల్ల బాలికలు విలువైన జీవితాలు నష్టపోతున్నారన్నారు. పిల్లలు బాగా చదివి కన్నవారికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ, స్ఫూర్తి కళాబృందం ప్రతినిధులు హరిప్రసాద్‌రాజు, రామరాజు, వెంకటరమణ, వరదరాజు పాల్గొన్నారు.

రామాయణంతో ఆదర్శ జీవనం



శ్రీనివాసరావు సత్కరిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: రామాయణంలోని విషయాలతో ఆదర్శ జీవన విధానం చేయవచ్చని గాయత్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో రామ వసంతోత్సవాల్లో భాగంగా సోమవారం 'రామాయణం జీవన పారాయణం'అనే అంశంపై ప్రసంగించారు. రామాయణం చదవడం ద్వారా వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలి, సామాజిక విషయాలు, సత్యం, న్యాయం ధర్మం ఆచరణ ద్వారా జీవన విధానం ఎలా కొనసాగుతుందో వివరించారు. ముందుగా వక్తను మందిరం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.కోమలరావు, సీహెచ్ నాగేశ్వరరావు, జి.విశ్వేశ్వరరావు, పి.వి.ఎస్.ప్రసాద్, పతంజలి శాస్త్రి పాల్గొన్నారు.

బోరు ఏర్పాటు



బోరును వేస్తున్న దృశ్యం

రణస్థలం: జె.ఆర్.పురం పంచాయతీలోని వెంకటేశ్వర కాలనీలో వేసవి దృష్ట్యా మంచినీటికి ఇబ్బంది కలగకుండా సర్పంచ్ బవిరి రమణ చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా కొత్తగా చేతి బోరును సోమవారం వేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ ఉన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఎచ్చెర్ల: కార్యక్రమంలో శంకరరావు తదితరులు

ఎచ్చెర్ల: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జరుగుళ్ల శంకరరావు అన్నారు. స్థానిక మండల మహిళా ప్రగతి కార్యాలయంలో ఐసీడీఎస్ సిబ్బంది పోషణ పఖ్వాడా వేడుకలను సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన వారిలో పోషక విలువలు పెరుగుతాయన్నారు. అనంతరం ప్రాజెక్ట్ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషణ వంటకాల స్టాల్స్‌ను తిలకించారు.

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరు, ఎచ్చెర్ల పోలీస్ క్వార్టర్స్ ఉన్నత పాఠశాలల్లో పోషణ పఖ్వాడా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పి.యశోధ, పి.అరుణకుమారి పాల్గొన్నారు. చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పాలు, గుడ్లు, కూరగాయాలు, పండ్లు వంటి వాటి ప్రయోజనాలు వివరించారు. బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, ఐదేళ్లలోపు పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు మాడుగుల జగదీశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు జరుగుళ్ల శంకరరావు, లక్ష్మణరావు, హెచ్‌ఎం ఆనందరావు, ధర్మవరం సర్పంచ్ అల్లు కన్నబాబు పాల్గొన్నారు.

జి.సిగడాం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సకాలంలో పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఐసీ సూపర్‌వైజర్ రజిని అన్నారు. నిద్దాం అంగన్‌వాడీ కేంద్రాలో పోషణ పఖ్వాడా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి ముర్రిపాలు పెట్టాలని సూచించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహార వస్తువులను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పెద్ది గోవిందరావు, ఏఎన్‌ఎం పద్మావతి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం యూపీ పాఠశాలల్లో బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

జి.సిగడాం: పోషణ పఖ్వాడా సంబరాలను స్థానిక కేజీబీవీలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు ప్రిన్సిపాల్ ఉపారత్నంకుమారి బహుమతులు అందజేశారు. అన్ని రంగాల్లో రాణించాలని బాలికలకు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మహదాస్యం రాధిక, సువ్వాడ రమాదేవి, రమణమ్మ ఉన్నారు.